# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



## తూర్పుగోదావరి

16+4

గురువారం 12 ఏప్రిల్ 2018

### పూలే స్ఫూర్తిప్రదాత

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 11:** అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తే జ్యోతిబాపూలే నుంచి స్ఫూర్తి పొందారని జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ కె. పూర్ణానందం తెలిపారు. వర్సిటీలోని సమావేశ హాల్లో మహాత్మజ్యోతిబా పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జేఎన్టీయూకే అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ కులరహిత సమాజం, మహిళా సాధికారత, సమానత్వం మొదలైన అంశాలపై పూలే పోరాడారని తెలిపారు. పూలే గొప్ప రచయిత అని సత్యసంశోధకుడని అన్నారు. దళితులకు చేయూతనిచ్చి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలను నెలకొల్పిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా డాక్టర్ కనకారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుబ్బారావు, ఓఎస్డీ కేవీ రమణ, డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు పాల్గొన్నారు.



జేఎన్టీయూకేలో పూలేకు నివాళి



# మనం

## గోదావరి జిల్లాలు

గురువారం | 12 | ఏప్రిల్ | 2018 | పేజీలు : 8

### జె.ఎన్.టి.యు.కెలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



కాకినాడ, ఏప్రిల్ 11, మనంన్యూస్: జె.ఎన్.టి.యు.కెలో మహాత్మ జ్యోతిరావుపూలే 192 జయంతి ఉత్సవాలను కాకినాడ జె.ఎన్.టి.యు.కె ప్రాంగణంలో కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. మహాత్మగా కొనియాడబడిన పూలే చిత్రపటానికి జె.ఎన్.టి.యు.కె అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే నుంచి స్ఫూర్తి పొందారని అన్నారు. పూలే ముఖ్యంగా కుల రహిత సమాజం, మహిళా సాధికారిత, సమానత్వం మొదలుగు అంశాలపై పోరాడారన్నారు. పూలే భారతదేశంలో మొట్టమొదటగా మహారాష్ట్రలోని సంతారా జిల్లాలో ఆడపిల్లలకు పాఠశాలను ప్రారంభించారన్నారు. ఈ పాఠశాలలో ఆయన భార్య శ్రీమతి సావిత్రీబాయి పూలే తొలి ఉపాధ్యాయునిగా పనిచేసి విద్యార్థినులకు తమ జీవితాలను అం దంగా మలుచుకునేలా ఆలంబన కల్పించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అథిధిగా రిటైర్డు ప్రొపెసర్ డా.కనకా రావు, రిజిస్ట్రార్ ప్రొ.వివి సుబ్బారావు, ఓ.ఎస్.డి కెవి రమణ, డైరక్టర్లు, ప్రోగ్రాం డైరక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్, విభాగధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ నానా టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.